క్లుప్తంగా

జీపీ భవనం ప్రారంభం



బచ్చన్నపేట: గ్రామీణ ప్రాంతాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో నిర్మించిన జీపీ భవనాన్ని సర్పంచ్ ఎండీ ఖలీల్‌బేగంఆజామ్‌తో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ నాగజ్యోతి, ఎంపీటీసీ లలిత, ఉప సర్పంచ్ సిద్ధారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జాతరలో అభివృద్ధి పనులు..



చిల్పూరు: అందరి సహకారంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా జాతరను విజయవంతం చేస్తామని జాతర కమిటీ చైర్మన్ బానోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. ఫత్తేపూర్–గార్లగట్టుతండాల పంచాయతీ పరిధిలోని మల్లన్నగండి వద్ద ఉన్న సమ్మక్క–సారలమ్మ జాతర అభివృద్ధి పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ రూప్లానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ ఊమ్లానాయక్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



పాలకుర్తి: మండలంలోని శాతపురం బస్‌స్టేజీ వద్ద ఎంపీటీసీ కౌసల్య నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎంపీటీసీ సర్పంచ్ పసులాది సుశీలతో కలిసి ప్రారంభించారు. ఉప సర్పంచ్ సంతోష్, అంజమ్మ, లక్ష్మి, రాజు, కృష్ణమూర్తి, శ్రీధర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

చిల్పూరు: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని చిన్నపెండ్యాల బస్‌స్టేజీ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. ఘన్‌పూర్‌కు చెందిన దేశబోయిన రమేష్, మల్లేష్ పనినిమిత్తం ద్విచక్రవాహనంపై హనుమకొండకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా చిన్నపెండ్యాల సమీపంలో వాహనం అదుపుతప్పడంతో రమేష్ కాలు విరిగి నుజ్జునుజ్జు అయింది. మల్లేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో నష్కల్‌కు వెళ్తున్న బీజేపీ నాయకుడు గంటి ఉపేందర్ యాదవ్ క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

మాదిగలంతా ఏకమవ్వాలి



నర్మెట: మాదిగ వర్గీకరణ పోరాటం చివరి దశకు చేరుకుంది.. మాదిగలు, ఉపకులాలు ఏకమవ్వాల్సిన అవసరముందని మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్మెస్పీ) జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరుపోతుల సుధాకర్‌లతో కలసి మాట్లాడారు. వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా కుట్రలు జరిగే అవకాశముందని, వాటిని తిప్పికొట్టాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంతి నర్సింగారావు, ఉపాధ్యక్షులుగా పెద్దమ్మ ప్రవీణ్, జల యాదగిరి, ఎనగందుల గణేష్, అధికార ప్రతినిధిగా మొండితోక నర్సింగారావు, ప్రధాన కార్యదర్శి కంతి రవికుమార్, కార్యదర్శులుగా ఆకునూరి స్వామిదాస్, ఎర్ర నర్సింహులు, బుచ్చాల రమేష్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు చుంచు రాజు, కొంపెల్లి అంబేడ్కర్, బిచ్చాల వంశి, వద్దూరి రమేష్, జినుక అజయ్, ఇరుగు రోహిత్, కుంటి అఖిల్, క్రాంతి కుమార్, మహేష్, సురేష్, ఎర్ర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి



పాలకుర్తి టౌన్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11, 12న ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్యతో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

తండా రోడ్లు అధ్వానం

- డ్రైయినేజీలు లేక రోడ్లపై పారుతున్న మురుగునీరు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని జిట్టెగూడెం, గాలిగుట్టతండా, నారాయణలొద్ది తండాలో రోడ్లు అధ్వాన్నంగా ఉండగా ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. అసలే అరకొర మట్టిరోడ్లు కాగా ఆ రోడ్లపై గుంతలు పడటంతో ఈ రోడ్డు వెంట ప్రయాణించే వారికి అనునిత్యం తిప్పలు తప్పడం లేదు. ఆయా తండాలలో డ్రైయినేజీ సౌకర్యాలు సరిగ్గా లేకపోవడంతో మురుగునీరంతా వచ్చి రోడ్డు పైన ఉన్న గుంతలలో చేరుతుంది. దాంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులకు సర్కస్‌ఫీట్లు, దుర్వాసన అవస్థలు తప్పడం లేదు. ఈ విషయమై పలుమార్లు సర్పంచ్, పంచాయతీ అధికారులకు చెప్పినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీలు లేక ఇళ్ల ముందు మురుగునీటి నిలుస్తుండగా దోమల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు చెపుతున్నారు. దుర్వాసన, దోమలు, ఈగలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు.

సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లేందుకు ప్రధానదారి

మండలంలోని తాటికొండ, జిట్టెగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని సమ్మక్క–సారలమ్మ జాతరకు భక్తులు వెళ్లేందుకు ఇదే ప్రధాన దారిగా ఉంది. జిట్టెగూడెం, నారాయణలొద్ది తండా వద్ద రోడ్డు గుంతలమయంగా, రోడ్డుపై మురుగునీరు ఉండగా జాతరకు ద్విచక్రవాహనాలు, ఆటోలు తదితర వాహనాలపై వచ్చే భక్తులకు రవాణా కష్టాలు తప్పేలా లేవు. జాతర సమీపిస్తున్నప్పటికీ ఈ రోడ్డుపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. జాతరకు దాదాపు 30 వేల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా స్పందించి తండాల్లో రోడ్ల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై నిలిచిన మురుగునీరు

దెబ్బతిన్న కల్వర్టు



కల్వర్టు వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

జనగామ రూరల్: వరంగల్ నుంచి జనగామ బస్టాండ్ దారిలో దేవీ థియేటర్ వద్ద డ్రెయినేజీ కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. గత మూడు నెలల క్రితం కల్వర్టు దెబ్బతిని చిన్న గుంత పడి అది పెద్దది కావడంతో అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని భయబ్రాంతులకు గురువుతున్నారు. ఇటీవల అధికారులు గుంతను పరిశీలించినా కల్వర్టును పట్టించుకోవడం లేదు. వెంటనే సంబంధిత అధికారులు కల్వర్టుకు మరమ్మతు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

కురుమ కులస్తులు ఆర్థికాభివృద్ధి చెందాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అజయ్ తదితరులు

రఘునాథపల్లి: కురుమ కులస్తులు ఐక్యతగా ముందుకు సాగుతూ ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనం వద్ద సంఘం నాయకులతో కలిసి గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఎంపీటీసీ ఉషారవి, సంఘం మండల అధ్యక్షుడు గుండా వెంకటయ్య, ఉప సర్పంచ్ యాద రాములు, వార్డు సభ్యుడు నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నిక



15వ వార్డు కమిటీల సభ్యులు



నియామకపత్రం అందుకుంటున్న స్టాలిన్



గుంటూరుపల్లి గ్రామ కమిటీ సభ్యులు

జనగామ: జనగామ పట్టణం 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ, ఇతర అనుబంధ సంఘాల కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. పార్టీ వార్డు అధ్యక్షుడిగా మల్లోజు గిరిబాబు, ప్రధాన కార్యదర్శిగా రాజబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మల్ల శ్రీశైలం, బండ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా ఇరుగు కృష్ణ, కోశాధికారిగా జేరిపోతుల ప్రభాకర్, యువజన విభాగం అధ్యక్షుడిగా పానుగంటి ప్రవీణ్, కార్యదర్శిగా సాయి, గుర్రపు సంపత్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా బీదని భాగ్యను ఎన్నుకున్నారు.

13వ వార్డు కమిటీ ఏకగ్రీవం

జనగామ పట్టణంలోని 13వ వార్డు కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, ధర్మకంచ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం పార్టీ, అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడిగా మిద్దెపాక స్టాలిన్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల భాస్కర్, యూత్ అధ్యక్షుడిగా చింతల సాయి, యూత్ ప్రధాన కార్యదర్శిగా గొంగళ్ల సాయి చరణ్, మహిళ అధ్యక్షురాలిగా తిప్పారపు స్వప్న, ప్రధాన కార్యదర్శిగా కల్యాణం సంజన, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గొర్రె ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా నాగిల్ల శ్రీను, బీసీ సెల్ అధ్యక్షుడిగా దుస్సా నరేష్, ప్రధాన కార్యదర్శిగా చెరుకు శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడిగా ఎండీ ఖాదర్ షరీఫ్, మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎండీ సలీ మ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా మారపాక సిద్దు, ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి నందు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా నాగిల్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా నమిలే యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

నర్మెట: కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందని, రానున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అవినీతిని ఇంటింటికి వివరించే బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలతో మండలంలోని ఆగాపేట, మాన్‌సింగ్‌తండా, ఇప్పలగడ్డ, గుంటూరుపల్లిలో సోమవారం గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆగాపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొంరె వెంకన్న, యూత్ అధ్యక్షుడిగా గౌరబోయిన కరుణాకర్, మహిళా అధ్యక్షురాలిగా ఆదూరి వసంత, మాన్‌సింగ్‌తండా అధ్యక్షుడిగా ఆంగోత్ ఎలేందర్, యూత్ అధ్యక్షుడిగా ఆంగోత్ శేఖర్, మహిళా అధ్యక్షురాలిగా జాటోత్ కమలమ్మ, ఇప్పలగడ్డ అధ్యక్షుడిగా ఇట్టబోయిన ప్రతాప్, యూత్ అధ్యక్షుడిగా ఇట్టబోయిన మహేష్, మహిళా అధ్యక్షురాలిగా మేకల పద్మ, గుంటూర్‌పల్లి అధ్యక్షుడిగా తుంగ యాదగిరి, యూత్ అధ్యక్షుడిగా యారవ దిలీప్, మహిళా అధ్యక్షురాలిగా గట్టుపల్లి సంజీవలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గాదె మోహన్‌రెడ్డి, భూక్య జయరాం, ప్రజ్ఞాపురం శ్రీను, గొల్లపల్లి కుమారస్వామి, మార్క చంద్రకళ, ధరావత్ లక్ష్మి, చెవుల పరశురాములు, వంగాల గోవర్ధన్, వలబోజు శ్రీనివాస్, కన్నెబోయిన రామకృష్ణ, బత్తుల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి పంచాయతీలో సఫాయిగా పనిచేస్తున్న మోతె లత భర్త ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం సర్పంచ్ ఏదునూరి రవీందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 2వేల సాయం అందజేశారు.

కేన్సర్ బాధితురాలికి..

బచ్చన్నపేట: మండల కేంద్రంలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధితురాలు కొండ నిఖిత చికిత్సకు అమ్మఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, చేనేత నాయకుడు గుర్రం నాగరాజు రూ.2వేల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. నిరుపేద కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలవాలని కోరారు. కాముని వేణు, కృష్ణ, నర్సింహులు ఉన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి చేయూత



బచ్చన్నపేట: కట్కూర్ గ్రామానికి చెందిన 2009 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహితురాలి కుటుంబానికి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. కట్కూర్ గ్రామానికి చెందిన పోలోజు భార్గవి తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. కాగా భార్గవిని స్నేహితులు పరామర్శించి రూ.13,700 సాయం అందించారు.

రేపు విద్యాజ్యోతిలో 'కామర్స్‌మీట్'



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కళాశాలలో రేపు కామర్స్‌మీట్, సాంస్కృతిక పోటీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఫాదర్ థామస్‌కిరణ్ తెలిపారు. రేపు (బుధవారం)నిర్వహించనున్న కామర్స్‌మీట్‌కు సంబంధించిన పోస్టర్లను కళాశాల ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడారు. జినిత్–2కే24 పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, బెస్ట్ కామర్స్ స్టూడెంట్, కామర్స్ క్విజ్, బ్యాలన్స్‌షీట్ కా బాద్‌షా, పోస్టర్ ప్రజెంటేషన్, కామర్స్ ఎగ్జిబిషన్, బిజినెస్ ప్లాన్, ఆడ్ మేనియం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రూప్‌డాన్స్, స్పాట్‌డాన్స్, జానపద, శాస్త్రీయ గీతాల పోటీలను నిర్వహిస్తారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అన్ని కళాశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని, పూర్తి వివరాలకు 96186 17916, 99491 07167 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాధిపతి మధుబాబు, అధ్యాపకులు లత, ప్రత్యూష, సునీతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ చెరువును నింపుతా..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘణపురం: మండలంలోని ప్రతీ చెరువును గోదావరి జలాలతో నింపుతానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షతన మండల పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంతో పాటు పదవీ కాలం పూర్తవుతున్న సర్పంచ్‌లకు పదవీ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండల సభకు హాజరయ్యే అధికారులు పూర్తి సమాచారంతో రావాలని, తూతూ మంత్రంగా వస్తే కుదరని అన్నారు. మండలంలోని ప్రతి చెరువును గోదా వరి జలాలతో నింపుతానని, ఇప్పటికే ఈఎన్‌సీ, సీ ఈలతో సమీక్షించానని, నీటిపారుదల అధికారులంతా టీం వర్కుగా పని చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో గతంలో మంజూరైన ఎంఆర్ఆర్, సీఆర్ఆర్, సీడీపీ, పీఎంజీఎస్‌వై నిధులు సుమారు రూ.300 కోట్ల పనులను యధావిధిగా కొనసాగనీయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

మాజీ సీఎంకు అభినందనలు..

పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన మాజీ సీఎం కేసీఆర్‌కు సర్పంచ్‌లంతా ముందుగా అభినందనలు తెలుపాలని అన్నారు. గత సర్పంచ్‌ల హయాంలో ఏనాడు జరుగనంత అభివృద్ధి నేటి సర్పంచ్‌లు చేశారని, ప్రతి గ్రామానికో ట్రాక్టర్, ట్యాంకర్, పల్లెప్రకృతి వనం, సెగ్రిగేషన్‌షెడ్, శ్మశానవాటిక, సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు ఇలా ఎన్నో ఉన్నాయని అన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డిలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఐబీ ఈఈ ప్రవీణ్, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ సురేందర్, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్యంలోనే శారీరక, మానసిక ఎదుగుదల



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ లావణ్య

రఘునాథపల్లి: బాల్య దశలోనే శారీరక, మానసిక ఎదుగుదల జరగాలని, అందుకు అంగన్‌వాడీలో అందించే పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య సూచించారు. బాల్యారంబదశ, సంరక్షణ విద్య దినోత్సవం పురష్కరించుకొని సోమవారం మండలంలోని రామచంద్రగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు ఆట పాటలు, కృత్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య నేర్పడం జరుగుతుందని, స్థాయికి అనుగుణంగా అభ్యాస దీపికలను ప్రభుత్వం అందిస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్ ఎస్. మంజుల అభ్యసన మూలాలను ఆకర్షణీయంగా తయారు చేసి వాటి గూర్చి తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్, ఉపాధ్యాయులు జె.శ్రీహరి, అంగన్‌వాడీ టీచర్ మంజుల, అయా భాగ్య తదితరులు పాల్గొన్నారు.

'ఓడిపోయిన పార్టీలు తప్పులు ఒప్పుకోవాలి'



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి: ప్రజలకు తప్పుడు పాలన అందించిన పార్టీలను ప్రజలు ఓడిస్తే వారు అంగీకరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి ఆమె మాట్లాడారు. మాజీ మంత్రి కడియం శ్రీహరి బీఆర్ఎస్ ఓటమిని సమర్ధించుకోవడం సరైంది కాదన్నారు. దయాకర్‌రావు ఎన్నో తప్పులు చేసి ఓటమిపాలయ్యారని తెలిపారు. రాజకీయాలు సరైన విధంగా చేయలేక పోతే ఉపసంహరించుకుని విశ్రాంతి తీసుకోవాలని ఝాన్సీరెడ్డి సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, కమ్మగాని పుష్పలీల నాగయ్య, బైరు భార్గవ్, మాదాసు హరీశ్, నీరటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం, పటిక స్వాధీనం

- ముగ్గురి అరెస్ట్.. వాహనాలు సీజ్



నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

చిల్పూరు : గుడుంబా తయారీకి తీసుకువెళ్తున్న నల్లబెల్లం, పటికను అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని లింగంపల్లి పంచాయతీ పరిధి కొమ్ముగుట్ట వద్ద వాహనాలు తనిఖీ చేయగా 1,150 కిలోల బెల్లం, 300 కిలోల పటికను పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. కాగా ఫత్తేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ ప్రవీణ్ బజాజ్ వ్యాన్‌లో వస్తుండగా అనుమానంతో పోలీసులు తనిఖీ చేయగా 750 కిలోల బెల్లం, 300 కిలోల పటికను గుర్తించినట్లు తెలిపారు.అలాగే లింగంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీ చేస్తుండగా ఫత్తేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ లక్పతీ ఆటోలో 150 కిలోల బెల్లం తరలిస్తూ పట్టుపడ్డాడని తెలిపారు. అనంతరం హుస్నాబాద్‌లోని పవన్ అనే వ్యక్తి షాపులో తనిఖీ చేసి 250 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకున్నారు. వ్యాన్, ఆటోను సీజ్ చేసి, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు, ఎస్సై నరేష్, డీటీఎఫ్ ఎస్సై మధు, హెడ్ కానిస్టేబుళ్లు యాకూబ్, సంజీవరావు కానిస్టేబుళ్లు దస్తగిరి, యాకూబ్‌పాషా, సలీమ్, బహదూర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కరుణాకర్, రవీందర్ పాల్గొన్నారు.

'మతతత్వాన్ని అవలంబిస్తున్న కేంద్రం'

బచ్చన్నపేట: కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంబిస్తూ ప్రజలపై, కార్మికులపై అనేకరకాల భారాలను వేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం ఇంజ ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి అన్నెబోయిన రాజు, కార్మికులు ఆలేటి సిద్ధిరాములు, బోడపట్ల బాలరాజు, పర్వతం నర్సింహులు, మానెపల్లి లక్ష్మణ్, బుర్రి సుధాకర్, గంధమల్ల మనోహర్, మనీ, రాజు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్, మతతత్వ విధానాలను అనుసరిస్తున్నారని అన్నారు. ఈ విధాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వడ్లకొండ సుధాకర్, గుండెబోయిన రాజు, కాట సుధాకర్, నల్లతీగల శ్రీను, చిలువేరు ఎల్లయ్య, వేల్పుల పెద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

తరిగొప్పుల/బచ్చన్నపేట: పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫిబ్రవరి 6వ తేదీ చివరి అవకాశమని, అర్హులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తరిగొప్పుల, బచ్చన్నపేట తహసీలార్లు కిష్టయ్య, విశాలాక్షి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి 2020 నవంబర్ 20 వరకు పట్టభద్రులై ఉండాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మరంగా పట్టభద్రుల ఓటు నమోదు చేపట్టారు. అర్హులైన యువతీ, యువకుల వద్దకు చేరుకొని దరఖాస్తులు అందజేసి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామాన్ని గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి చేశామని సర్పంచ్ గట్టు మంజులమల్లేశం అన్నారు. సోమవారం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూల కిష్టయ్య, వార్డు సభ్యులు జూల కిష్టయ్య, మేకల ఉపేందర్‌రెడ్డి, గద్ద శ్రీనివాస్, కరుణ, రాణి, విజయ, న ర్సింహులు, భవాని, బాలమణి, సంధ్య పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

జఫర్‌గఢ్: జీవాల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్యమాలతోనే పరిష్కారమవుతాయని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం కమిటీ సభ్యుడు ఎక్కల రాజబీరయ్య అన్నారు. మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఎస్సై మహేందర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, కత్తుల రాజు, గజ్జి రాజకుమార్, జిల్లెల రవి, నల్లబోయిన రాజు పాల్గొన్నారు.

జాతర పనులు చేయాలి

చిల్పూరు: జాతరలో అభివృద్ధి పనులు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ అన్నారు. మండలంలోని కొండాపూర్–శ్రీపతిపల్లి గ్రామాల సరిహద్దులోని సమ్మక్క–సారలమ్మను సోమవారం నాయకులతో కలిసి దర్శించుకుని పూజలు చేశారు. మహేందర్, పుట్ట రాజు, గాలి రాజు, సంపత్, గణేష్ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, యువకులకు సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య చేతుల మీదుగా క్రీడా పరికరాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రీడాసామగ్రిని ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. క్రీడాసామగ్రిని వినియోగించుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.

నేడు సింగరాజుపల్లికి విమలక్క రాక

దేవరుప్పుల: సింగరాజుపల్లిలో మహాజన ప్రజావాణి ఫౌండర్ ఆధ్వర్యంలో నేడు గద్దర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు విమలక్క రానున్నట్లు సురేష్ సోమవారం తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన ముస్లిం నాయకులు

జనగామ రూరల్: ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన మహ్మద్ అమీర్ అలీఖాన్‌ను కాంగ్రెస్ జనగామ సీనియర్ నాయకుడు, న్యాయవాది జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో ముస్లిం నాయకులు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. హుస్సేన్ భరత్, ఇర్ఫాన్, అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండ ఉన్న పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి వారికి పాఠాలు బోధించారు. హెచ్ఎం ప్రకాశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.